విజేత జట్టుకు బహుమతి అందజేస్తున్న సీఐ బాబురావు, ఎస్సై ఉపేందర్

క్రీడలతో మానసికోల్లాసం..

గార్ల, బయ్యారం సీఐ బాబురావు

గార్ల, డిసెంబర్ 17: క్రీడలతో మానసిక ఉల్లాసం, స్నేహభావం పెంపొందుతుందని గార్ల, బయ్యారం సీఐ బాబురావు అన్నారు. ఆదివారం మర్రిగూడెంలోని వేట వేంకటేశ్వరస్వామి క్రీడా మైదానంలో సర్కిల్ పోలీస్, గార్ల, బయ్యారం మండలాల జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫైనల్ మ్యాచ్‌లో గార్ల ప్రెస్‌టీమ్‌పై గార్ల, బయ్యారం పోలీసు టీమ్ 46 పరుగుల తేడాతో విజయం సాధించింది. అనంతరం సీఐ బాబురావు మాట్లాడుతూ.. క్రీడా పోటీల్లో గెలుపు, ఓటమి సహజమని, ఓటమితో క్రీడాకారులు నిరుత్సాహం చెందకుండా గెలుపొందేందుకు కృషి చేయాలన్నారు. క్రీడల్లో పాల్గొన్న ప్రెస్ టీం సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గార్ల ఎస్సై బానోత్ వెంకన్న, బయ్యారం ఎస్సై ఉపేందర్ , రెండు మండలాల ప్రెస్ టీమ్ సభ్యులు కైలా ప్రకాశ్, సోమన్న, సంపసాల వెంకటేశ్వర్లు, వీరన్న, రవి, గిరి, తోడేటి రాము, వెంకట్, కొండల్‌రావు, సతీశ్, జాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రవిబాబు, పీఈటీ విజయనిర్మల

రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో
ఏకలవ్య విద్యార్థినుల ప్రతిభ

బయ్యారం, డిసెంబర్ 17: రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో బయ్యారం ఏకలవ్య పాఠశాల విద్యార్థులు పాల్గొని 15 పతకాలు సాధించి రాష్ట్ర స్థాయిలో సత్తా చాటారు. ఈనెల 14 నుంచి 16 వరకు రాజన్నసిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటలో రాష్ట్రస్థాయి బాక్సింగ్, చెస్, రెజ్లింగ్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు పౌర్ణమి, కృష్ణకుమారి, భారతి, హేమలత, దివిజ, విద్య శ్రీ చందన, శ్రీనిధి, జయశ్రీ, దయాన, శృతి, వీరాబాయి ఏడు బంగారు, నాలుగు వెండి, నాలుగు కాంస్య పతకాలు సాధించారు. ఈ సందర్భంగా వారిని ప్రిన్సిపాల్ రవిబాబు, వైస్ ప్రిన్సిపాల్ గీత, విజయనిర్మల అభినందించారు.

నూతనంగా ఎన్నికైన ఆలయ కమిటీ సభ్యులు

వేంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ ఎన్నిక

కేసముద్రం, డిసెంబర్ 17: మండల పరిధి అమినాపురం గ్రామంలోని భూనీలా సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ నూతన కమిటీని ఆదివారం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా ఓలం మురళి, ప్రధాన కార్యదర్శిగా బచ్చు పరమేశ్వర్, కోశాధికారిగా కోయగూర యాకూబ్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా చీకటి వెంకటరామ నర్సయ్య, అంబటి మహేందర్‌రెడ్డి, సహాయ కార్యదర్శులుగా హనుమాన్ల వేణుగోపాల్‌రెడ్డి, శ్రీరామ్ సంతోష్‌ను ఎన్నుకున్నారు. సమావేశంలో వద్దిరాజు దేవేందర్, ఎస్ వెంకట స్వామి, ఓలం రాజేశ్వరరావు ఉన్నారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

- విద్యార్థి దశ నుంచే తల్లిదండ్రులు ప్రోత్సహించాలి
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి
- తొర్రూరులో రాష్ట్రస్థాయి బేస్‌బాల్ ఎంపిక పోటీలు ప్రారంభం

పోటీలకు ఎంపికైన క్రీడాకారులతో ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

తొర్రూరు, డిసెంబర్ 17: జీవితంలో ఎదగడానికి చదువు ఒక్కటే ప్రాధాన్యత కాదని, విద్యార్థి దశ నుంచే క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, క్రీడలు మానసిక వికాసానికి దోహదపడుతాయని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో తొర్రూరు పట్టణంలోని యతిరాజారావు పార్కులో నిర్వహిస్తున్న ఉమ్మడి పది జిల్లాల స్థాయి బాలబాలికల బేస్ బాల్ క్రీడాకారుల ఎంపిక పోటీలను ఆదివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, అందుకు తల్లిదండ్రులు సైతం సహకరించాలన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ అలవడుతుందని, ఉన్నత విద్యలో రిజర్వేషన్లు పొందే అవకాశం ఉంటుందన్నారు. క్రీడా పోటీల నిర్వహణకు సంపూర్ణ సహకారం అందిస్తామని, ప్రభుత్వం కూడా క్రీడాపోటీలు నిర్వహించేందుకు చర్చిస్తామన్నారు. ఈ క్రీడల ప్రారంభానికి వచ్చిన తనకు చదువుకున్న రోజులు గుర్తుకొస్తున్నాయని తెలిపారు. విద్యార్థులు క్రీడలపై ఆసక్తి కనబరుస్తూ చదువులో ఉత్తమ ఫలితాలు సాధించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా సెక్రటరీ జ్యోతి, రాష్ట్ర పరిశీలకుడు గంగా మోహన్, ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, క్రీడల కన్వీనర్ చెడుపల్లి ఐలయ్య, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, పార్టీ నాయకులు ముత్తినేని సోమేశ్వరరావు, కేతిరెడ్డి నిరంజన్‌రెడ్డి, పెదగాని సోమయ్య, కౌన్సిలర్లు ఎన్ గజానంద్, బీ రాము, మండల అధ్యక్షుడు ఎస్ సంతోష్, డీ సోమన్న, ఎన్ శ్రీనివాస్, సీ శ్రీనివాస్, ఎం మల్లేశం గౌడ్, మోహన్, వెంకన్న, కిషన్‌యాదవ్, క్రీడాకారులు, కోచ్‌లు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామిని కొలిస్తే సకల శుభాలు

హరిహరసుతుడు అయ్యప్పస్వామిని కొలిస్తే అందరికీ శుభాలు కలుగుతాయని ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి అన్నారు. తొర్రూరులోని టీచర్స్ కాలనీలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ 18వ నారికేల యాత్ర సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన భారీ పడిపూజకు భర్త రాజరామ్మోహన్‌రెడ్డి, అత్త పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డితో కలిసి పాల్గొని అభిషేకాలు చేసి అనంతరం మాట్లాడారు. మాజేటి నరసింహారావు, రేణికుంట్ల శివశర్మ గురుస్వాముల వేదమంత్రోచ్ఛారణతో పడిపూజ వైభవంగా కొనసాగింది.

పంబారట్టుకు రావాలని ఆహ్వానం

మహబూబాబాద్‌లోని కేవీబీనగర్‌లో ఉన్న హరిహర క్షేత్ర అయ్యప్ప దేవాలయంలో ఈనెల 26న మండల పూజోత్సవం సందర్భంగా నిర్వహించనున్న పంబారట్టు కార్యక్రమానికి రావాలని ఆలయ నిర్వహణ కమిటీ బాధ్యుడు దారం ప్రసాద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డిని ఆహ్వానించారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఆలయ కమిటీ సభ్యులు పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద పంబారట్టు నిర్వహిస్తున్నామని, మండల పూజోత్సవం సందర్భంగా నిర్వహించే శోభాయాత్ర, పంబారట్టు, స్వామికి అభిషేకాలు అనంతరం మాలధారులు, భక్తులకు మహా అన్నదానం, రాత్రి పడిపూజ కార్యక్రమం, అల్పాహారం ఉంటుందన్నారు. కార్యక్రమంలో కే సోమిరెడ్డి, వీ మధు, ఈ రాంబాబు, బీ సంపత్, వీ సురేశ్, బీ శ్రీనివాస్, కే పరమేశ్, ఎన్ మోహన్‌రావు, జీ సతీశ్, బీ కమల్, ఆర్ వెంకన్న, పీ ఏకాంబ్రం, పూజారి మధుశర్మ తదితరులు పాల్గొన్నారు.

దేవుడి కృపతో మంచి మార్గంలో జీవించాలి

- వరంగల్ క్యాథలిక్ చర్చి ఫాదర్ ఉడుముల బాల
- శనిగపురంలో ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు

మినీ క్రిస్మస్ వేడుకల్లో వాక్యోపదేశం చేస్తున్న ఫాదర్ ఉడుముల బాల

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 17: సమాజంలో ప్రతి ఒక్కరూ యేసుక్రీస్తు కృపతో మంచి మార్గంలో జీవించాలని వరంగల్ క్యాథలిక్ చర్చి ఫాదర్ ఉడుముల బాల అన్నారు. ఆదివారం మండల పరిధిలోని శనిగపురం గ్రామంలో ఉన్న మేరీ మాత చర్చిలో బంజారా సేవాసమితి ఆధ్వర్యంలో మినీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉడుముల బాల మాట్లాడుతూ.. నేటి యువత చెడు అలవాట్లకు లోను కాకుండా మంచి మార్గంలో నడవాలన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి అన్ని పండుగల్లో భాగస్వామ్యం కావాలన్నారు. పిల్లలు, పెద్దలు ఆనందంగా క్రిస్మస్‌ను జరుపుకోవాలని పేర్కొన్నారు. అనంతరం చర్చిలో బంజారా మహిళలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సేవా భావం పంచుతూ నిజాయితీగా ఉంటూ, మంచిని అనుసరించాలన్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి ఈ ప్రాంతంలో ప్రజలు సేవా భావాన్ని పెంపొందించుకొని ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా యేసుక్రీస్తు జన్మించిన తీరును భక్తులకు వివరించారు. వాక్యోపదేశం చేశారు. క్రిస్మస్ సందర్భంగా జిల్లాలోని పలు మండలాల్లో దివ్యాంగులకు నిత్యావసర సరుకులు అంద చేశారు. కార్యక్రమంలో ఫాదర్లు పాల్‌రాజ్, పీటర్, సైమన్, జోసఫ్, కిరణ్, కిశోర్, కేసముద్రం, నెల్లికుదురు, ఈదులపూసపల్లి, బలపాల గ్రామాల్లోని సంఘాల గురువులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గోదాదేవి పల్లకీ సేవ

మరిపెడ, డిసెంబర్ 17: మున్సిపల్ కేంద్రంలోని సీతారామాంజనేయస్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవం సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకుడు శ్రీమన్నారాయణాచార్యుల నేతృత్వంలో మహిళలు, భక్తులు వేకువజామున మంగళ హారతులతో గోదాదేవికి ప్రత్యేక హారతులు ఇచ్చారు. అనంతరం ఆలయ పురవీధుల్లో ఆండాల్ పల్లకీని ఊరేగించి సామూహిక తిరుప్పావై ప్రవచనాలు పఠించారు. కార్యక్రమంలో గంట్ల రంగారెడ్డి, బోనగిరి సత్యనారాయణ, గర్రెపల్లి కాంతారావు, వుల్లి శ్రీను, ఎర్రోళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ దండోరా
రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఎల్లయ్య

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 17: ఎమ్మార్పీఎస్ దండోరా రాష్ట్ర అధికార ప్రతినిధిగా మహబూబాబాద్ పట్టణంలోని కేటీఆర్ కాలనీకి చెందిన కోండ్ర ఎల్లయ్యను సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో నియమించిట్లు తెలిపారు. మలి దశ ఉద్యమం నుంచి అనేక పోరాటాలు చేస్తూ, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎల్లయ్య నిరంతరం కృషి చేయడంతో రాష్ట్ర కమిటీలోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎల్లయ్యకు పట్టణంలోని నాయకులు అభినందనలు తెలిపారు.

గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర
అధ్యక్షుడిగా సురేందర్

కొత్తగూడ, డిసెంబర్ 17: తెలంగాణ రాష్ట్ర గిరిజన ఉపాధ్యాయ సంఘం (టీడబ్ల్యూటీయూటీఎస్) రాష్ట్ర అధ్యక్షుడిగా వజ్జ సురేందర్ ఎన్నికయ్యారు. ఆదివారం హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయనను ఎన్నిక చేసినట్లు తెలిపారు. సురేందర్ మండలంలోని సాధిరెడ్డిపల్లి ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ధరావత్ రాజు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బీ హరిసింగ్ రాథోడ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా రమేశ్, మరో 27మందికి కార్యవర్గ సభ్యులుగా అవకాశం కల్పించారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s. Shriram Finance Limited, **WARANGAL-2 Branch**. I issue the following notice to general public. My client intends to grant loan to **KALERU RAMA, W/O. RAVI,** Resident of Chinnamupparam Village, Inugurthy, Mahabubabad, by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes. Mortgages. Sale Agreements Court Attachments. Court Disputes ect., shall be informed to the address mentioned below in writing within 05 Days days from the date of this notice. Otherwise, later objections not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

House with open place bearing H.No. 4-115 to an extent of 440.00 Sq.Yards or 367.89 Sq.Mtrs. AC Sheet & G.I. Sheet covered with plinth area of 1170.00 Sq.feet situated at Chinnamupparam Village of Inugurthy Mandal and Mahabubabad District within the limits of Grampanchayath Chinnamupparam Village and SRO Mahabubabad is bounded by: East: GP Road, West: Land of Kaleru Ravi, North: Land of Kaleru Devanna, South: Land of Kaleru Rajendar.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal.
Cell: 9849365117